# టూడూ

**మధ్యప్రదేశ్‌లోని మ**
అంత చెప్పుకోదగ్గ ప్రదేశం కాని ఆఊర్ల నా నృత్యప్రదర్శన ఉంది. ఊరు చిన దైనా అఖిలభారత స్థాయిలో దిగ్గజాలవం కళాకారు లెందరో వస్తున్నారు.

సాధారణంగా ప్రోగ్రామ్‌కి నేనే ఊ వెళ్ళినా నాన్నగారో, అమ్మో నాతోపా వస్తారు. ఈసారి నాన్నగారి స్నేహితు కొడుకు సురేష్‌ని నాతో వెళ్ళమని బతివ లేరు. నాకు ససేమిరా ఇష్టంలేదు. అత మీద నాకు సదభిప్రాయం లేదని నాన్న గారికి తెలుసు. అయినా పంపించారు ఏ విధంగానైనా మా మధ్య సత్సంబంధ ఏర్పడాలని ఏదో ఆశ!

నాకా యోచనేలేదు. నృత్యం నామార్గం. నాగమ్యం-నాప్రాణం. కళల విలువ గ్రహి చేంత సున్నితత్వం సురేష్‌లో ఉంద నేననుకోను. అంతేకాక ఉద్యోగం సద్యోగ లేకుండా తండ్రి సంపాదించిన ఆస్తి జల్సాగా ఖర్చుపెడుతూ తిరిగే అతని నేను గౌరవించలేను. నా ఉద్దేశాలేమిటో అతనికి తెలియదు. ఉత్సాహంగా మ బృందంలో అతనూ ప్రయాణమయ్యాడు నాన్నగారిని నొప్పించ లేకనేను మౌనంగా ఊరుకున్నాను.

ం ం ం ం

రోజున్నర ప్రయాణం చేసి ఆ ఊరు చేరుకున్నాం. అవన్నీ అడవి ప్రదేశాలు. అక్కడికి మరో పదికిలో మీటర్లదూరంలో ఉన్న నీలానగర్ వి.ఐ.పి. గెస్ట్‌హౌస్‌లో మా బస. ఆరాత్రికే నానృత్యప్రదర్శన.

అలసిసొలసిన మా బృందమంతా ఎవరి గదుల్లో వాళ్లు సర్దుకుంటున్నారు. నేనూ తలారా స్నానం చేసివచ్చి కూర్చున్నాను అక్కడి ప్రకృతిని చూస్తే నా మనసు పులకించిపోతూంది. ఎటుచూసినా పచ్చదనం రంగురంగుల పువ్వులు, వింతవింత పరిమళాలు, చల్లనిగాలి అతి ప్రశాంతంగా ఉందా వాతావరణం. నాకొక్కసారి అంతా నొల్లుకుని మూట కట్టేసుకోవాలనుంది.

"మేమ్ సాబ్ !"

అంతవరకు కిటికీలోంచి బయటకు చూస్తూన్న నేను ఉలిక్కిపడి ద్వారం కేసి తిరిగాను. భయంతో కెవ్వున అరవబోయి నన్ను నేను తమాయించుకున్నాను. ఆ కంఠం ఎంత మోటుగా ఉందో రూపం అంత వికృతంగా ఉంది. అంతవరకూ ఆకాశంలో విహరిస్తూన్నట్లున్న నాకు హఠాత్తుగా అగాధంలో పడిపోయినట్లయింది.

"ఎవరు ? ఎవర్నువ్వు ?" కంగారుగా అడిగాను.

"నాపేరుటూడూ. మీ పనులు చూడమని మేనేజర్ పంపించాడునన్ను" హిందీలో చెప్పేడు.

నాకు హిందీ అంతబాగా మాట్లాడటం రాదు. అయితే అర్థం చేసుకోగలను.

ఈ పిశాచాన్ని నేను చూసే భరించలేకపోతూంటే ఇకపని చేయించు కోవడం కూడానా !

వాడదోలా చూస్తున్నాడునన్ను ఎప్పుడూ మనుషుల్ని చూడని వాడిలా - నన్ను నఖశిఖ పర్యంతమూ ఆబగా చూస్తున్నాడు. ఆ చూపులు మనిషి చూపుల్లాలేవు. మృగం చూపుల్లా ఉన్నాయి. నాకు కంపరంగా ఉంది. భయంగానూ ఉంది.

"గెటౌట్ !" గట్టిగా అరిచాను.

వాడు ఆశ్చర్యంగా చూసి ఓ అడుగు వెనక్కివేసాడు. కాని వెళ్ళలేదు.

"జావ్ !" మళ్ళీ కసిరాను.

వాడుకదల్లేదు.

నాకేకలువినికాబోలు ప్రక్కరూములో ఉన్న సురేష్ పరుగెత్తుకొచ్చాడు.

ఒక్క క్షణం వాడిని చూసి నాలాగే నిల్చుండిపోయి "ఎవర్నువ్వు ! ఎందుకొచ్చా విక్కడికి ?" అని దబాయించి అడిగాడు. సురేష్‌కి హిందీ చాలా బాగా వచ్చును.

"నేను ఆదివాసి టూడూని సర్కార్. ఈ గెస్ట్‌హౌస్‌లో పనివాడిని మీకేదైనా అవసరమైతే నన్ను పిలవమని చెప్పడానికొచ్చేను..." అదోరకం యాసతో చెప్తున్నాడువాడు.

సురేష్ పెద్దగా నవ్వేసి నన్నోఫూల్‌లా చూసి "వీడిని దొంగనుకున్నావా ? దయ్యమనుకున్నావా ?" అన్నాడు.

అప్పటికి నేను కాస్త సర్దుకున్నాను.

చట్టునపర్స్ తెరచి ఓ పదిరూపాయల కాగితం తీసి వాడి ముందు పడేసి "అది తీసుకుని వెళ్ళు. నీ అవసరం ఏమీ లేదిక్కడ" అన్నాను, సురేష్‌కి జవాబు చెప్పకుండా.

వాడు ఆ పదిరూపాయల వంక ఖాతరు లేనట్లుగా చూసి నెమ్మదిగాతెచ్చి టేబిల్ మీద పెట్టేడు.

"చూసావా, వాడికెంత గర్వమో ! అయినా పది రూపాయ లెందుకిచ్చావు ?" నన్ను నిలదీసినట్లుగా అడిగాడు సురేష్ మా ప్రయాణంలో అప్పటికే రెండుమూడు సార్లు నామీదేదో హక్కు లభించినట్లుగా చొరవ తీసుకున్నాడు కూడా.


నేనేం మాట్లాడలేదు. ఏ కారణం చెప్పి నాన్నగారిని. ఒప్పించి ఈ సురేష్ పోరు వదుల్చుకుందా మా అనిచూస్తున్నాను ఇంతలో టూడూ కంఠం వినిపించింది.

"మీలాంటి గొప్పవాళ్ళ దగ్గర పది, ఇరవై కాదు ఇంకా విలువైనదేదో తీసుకోవాలి" నవ్వేడు వాడు. చీకిరికళ్ళు ఇంకా లోతుకిపోయి, చెవుల వరకు నోరుసాగి, గవ్వల్లాంటి దంతాలు అసహ్యంగా కనుపించాయి. పిశాచాల నవ్వు ఇలాగే ఉంటుంది కాబోలన్నట్లుందా నవ్వు.

"మరేం ? వీడేదో పెద్ద ప్లాన్ మీదే ఉన్నాడు!" సురేష్ హెచ్చరికగా చూసాడు

ఎ. శ్యామలారాణి






నాకేసి.

టూ డూకి ఆమాటేమిటో అర్థంకాక ఏమిటంటాడన్నట్లు చీపికళ్ళు చికిలించి కనుబొమ లెగరేసి నవ్వాడు నాకేసి తిరిగి.

"అవసరమైతే పిలుస్తాలే వెళ్ళు" అన్నాను.

"మంచి నిద్రపాడయింది....ఛ...." సణుక్కుంటూ వెళ్ళేడు సురేష్.

అ వెనుకే టూ డూ బయటకు నడిచాడు నేను తలుపులు మూసి గడియపెట్టేసాను.

కాలక్షేపాని కేదో పుస్తకం తీసి చదువుతున్నాను.

తలుపు మీద టకటక మన్న ధ్వని.

వంటరిగా ఉన్నప్పుడేదైనా మాట్లాడాలని సురేష్ వచ్చేడేమోనని అదోరకం భయం వేసింది.

తలుపు తెరిచాను.

ఎదురుగా టూడూ !

అయితే ఇందాకటిలా నేను భయబడలేదు. "మళ్ళీ ఎందుకొచ్చావ్ ?" విసుగ్గా అడిగాను.

"గులాబీ !" అంటూ నాచేతిలో పెట్టి అలాగే నిల్చున్నాడు. ఆ పువ్వు అందాన్ని చూస్తూ క్షణకాలం వాడెదురుగా ఉన్న విషయం మరచిపోయాను. కాని, వెంటనే చిరాకు వేసింది. వీడెందుకిలా ఏదో ఒక పేరు పెట్టుకుని వస్తున్నాడు !

"గులాబీ మీరూ ఒక్కలాగే ఉన్నారు!" అది ప్రశంసలా లేదు. వినడానికి వికృతంగా ఉంది. వాడిరూపంలాగే.

"మేమ్ సాబ్ ! ఈరోజే కదా మీ నాట్యం ?"

"ఊఁ" వీడికెందుకో ?

"అవగానే వెళ్ళిపోతారా ?"

"ఆ"

"మీగుర్తుగా నాకే మిస్తారు ?" చాలా తొరవగా అడిగాడు.

క్రూరంగా ఉన్న ఆముఖం చూస్తూంటే ఏమైనా దౌర్జన్యంగా తీసుకోగలడనే అనిపించింది. ఒక్కసారి సురేష్‌ని పిలుద్దామనిపించి అంతలోనే ఆ ఆలోచనను ఉపసంహరించుకున్నాను. అతని దగ్గర అలుసవటం నాకసలిష్టం లేదు.

"ఆటోగ్రాఫ్ కావాలా ?" తెచ్చుకున్న ధైర్యంతో అడిగాను టూడూని. వాడికి బోధపడినట్టు లేదు. కొంతసంజ్ఞ చేస్తూ వివరించాను.

"నాకు చదువురాదు !" అతివిసుగు, చిరాకు కనిపించాయా ముఖంలో.

"నన్ను డిస్టర్బ్ చేయకయితే. వెళ్ళు !" తీవ్రంగానే అన్నాను. టూడూ అదోలా ముఖం పెట్టి వెళ్ళిపోయాడు.

మధ్యాహ్నం అందరం భోజనాలు చేసాం. మావాద్య బృందమంతా ఎవరి గదుల్లో వారు విశ్రాంతి తీసుకుంటున్నారు. నాలుగు దాటితే నేను మేకప్ వేసుకోవాలి. రాత్రంతా సరియైన నిద్రలేక బడలికగా ఉంది. అయినా మధ్యాహ్నం నిద్రపోయే అలవాటు లేదునాకు అంతేకాక చుట్టూ ఉన్న మనోహరమైన ప్రకృతి నన్ను ఖైదీలా నాలుగు గోడల మధ్య ఉండనివ్వడంలేదు. పురివిప్పిన నెమలిలా నాట్యం చేస్తూంది నా మనసు

నెమ్మదిగా లేచి నా గది తలుపులు దగ్గరగా మూసి వంటరిగా గెస్ట్‌హౌస్ తోటలో నుండి అలాఅలా ముందుకి నడిచాను. ఆకాశాన్నంటు తున్నట్లున్నగంభీర వృక్షాల్నీ, పువ్వుల్నీ, పిట్టల్నీ అలా చూసు కుంటూ సాగిపోతూంటే ఎంతదూరం వచ్చానో నాకే తెలియలేదు.

ఇప్పుడు నాతో వచ్చినవాడు సురేష్‌కాక నా మనసుకి నచ్చిన వాడయితే ఇంకెలా ఉండేది ! ఏదో చిలిపి ఊహ మనసును గిలిగింతలు పెడుతూంటే పరవశింపజేసే ఆప్రకృతిలో పట్టికపై నాట్యం చేయాలని పిస్తోంది. పట్టరాని పరమానందంతో పాదాలు నేలను తాకుతున్నట్లే అనిపించడం లేదు.

"మేమ్ సాబ్ !"

ఇంత తన్మయావస్థ చట్టున చెదరిపోయింది. అ ఒక్క కేక చాలు నా ఆనందమంతా హరించుకుపోవడానికి.

నేను వెనుదిరిగాను.

టూడూ ఉరకలతో వస్తున్నాడు.

దూరాన సిమెంట్ ఫ్యాక్టరీ, గెస్ట్‌హౌస్ చిన్న చుక్కల్లా కనిపిస్తున్నాయి.

'ఇదెక్కడి శనిరాబాబూ !' అని నాకు గుండెలోంచీ సన్నగావణుకు మొదలయింది ఈదయ్యపు మనిషి ఏంకూస్తాడో ? ఏం చేస్తాడో ?


వాతావరణం చల్లగాఉన్ననాకు చెమటలు పట్టేసాయి. చలనం లేకుండా నిలబడిపోయాను.

"ఎంత ప్రమాదమోతెలుసా? ఒక్కరూ ఎందుకొచ్చారు ? ఇంకొంచెందూరం వెళ్తే మా గూడెం వాళ్లే ఉన్నారు. మంచి మనుషులుకారు. అంటే తెలిసిందను కుంటాను ! "అదోలా భావగర్భితంగా ఓ వెధవ నవ్వునవ్వి నాకేసి చూసాడు. వాడు నవ్వినప్పుడల్లావంటికి ? కారంరా సుకున్నట్లు వుతూంది నాకు.

"నువ్వెందు కొచ్చావసలు?" నా భయాలేవీ బయటపడకుండా తెచ్చుకున్న గాంభీర్యంతో అడిగాను.

వాడు వినిపించుకోకుండా చెప్తున్నాడు.

"ఒకసారైతే ఈ ప్రాంతంలో ఎలా వచ్చిందో ఓ చిరుతపులి ప్రవేశించింది. వరుసగా నలుగుర్ని పొట్టన పెట్టుకుంది !" భయంకరంగా పులిగర్జన చేసిమరీచెప్పేడు.




నాకళ్ళ ఎదురుగా ఓ భయంకరాకార ప్రత్యక్షమైంది. పెనుకేక వేసాను నేను రెండు చేతులా ముఖం కప్పుకుని.

ఒక్క క్షణం తర్వాత పెద్దనవు వినిపించింది.

టూడూ విరగబడి భయంకరంగా నవ్వుతున్నాడు.

"మేమ్ సాబ్ ! అదిపిల్లి-పులికాదు !" అంటూ

ఆ ఆకారం కదిలివెళ్ళింది నింపాదిగా.

వాడికేంతెలుసు—నాకు పిల్లి అంటే చచ్చేంత భయమని !

మనసంతా చీదరగా అయిపోయింది. చిఱ్ఱు-చిఱ్ఱు మంటూ వెనుదిరిగాను. నాకు పిల్లిని చూస్తే భయం అని కూడా తెలిసిపోయింది వాడికి. ఏదో భీతాహంగా ఉంది.

హటాత్తుగా నాదృష్టి గెస్టహౌస్ వైపు మళ్ళింది. సురేష్ వస్తున్నాడు. ఒక్కోసారి మనం ఎంతగానో చీదరించుకునే మనుషులే అతి ఆత్మీయులైపోతారు. అప్పుడతను నా కళ్ళకి అపద్బాంధవుడిలా కనుపించాడు. అతని మీద పేరుకున్న అయిష్టాలన్నీ ఒక్కసారిగా నెట్టి 'సురేష్' అన్నాను ఆనందంగా నా అంతటనేనుగా అదే అతన్ని పిలవడం. ఏదో లొంగుబాటుగా అందుకే అనిపించిందేమో అతనికి-

"వన విహారం చేయాలంటే తోడుగా ఈ వెధవే దొరికేడా నీకు ? !" మాట మాట సందునా వినిపించిన హేళనకు ఒళ్ళు మండింది నాకు.

"నేనేం వెంట పెట్టుకురాలేదు. నువ్వెలా వచ్చావో వీడూ అలాగే వచ్చాడు ! నేనూ నిర్లక్ష్యంగానే అన్నాను.

"అంతే ?" సురేష్ ముఖంలో రంగులు మారాయి. 'నీదృష్టిలో మా ఇద్దరికీ తేడా లేదన్నమాట' అనే భావం ధ్వనించింది. అవమానం అతని ముఖంలో స్పష్టంగా కనిపించింది. నేను తొందరపడి ఆ మాట అనేసానేమో ! ఎంతైనా నాన్నగారి అభ్యర్థన మీదే కదా అతనునాతో వచ్చాడు. నేను కాస్తతగ్గిపోయాను.

"ఏమిటో పట్నాల్లో మన జీవితాలు యాంత్రికంగా ఉంటాయి. ఇక్కడి వాతావరణం చూస్తూంటే నన్ను నేనే మరచిపోయాను. పోనీ కాసేపు హాయిగా గడుపుతున్నానను కుంటే దయ్యంలా వీడొకడు తగులబడ్డాడు. అయినా పాపం-విశ్రాంతి తీసుకోకుండా నువ్వెందు కొచ్చావ్ ? కాఫీ టైమవుతూంది-పద. కాఫీ తీసుకుందాం."

అన్నాను వీలైనంత ప్రసన్నంగా.

సురేష్ ముఖం కాస్త విప్పారింది.

ఏమీ అర్థంకాక చింపాంజీ ముఖంతో మా ఇద్దరినీ మార్చిమార్చి చూస్తున్నాడు టూడూ. సురేష్‌వాడి మీద పడ్డాడిక-

"నువ్వెందు కొచ్చావ్ ?"

"మేమ్ సాబ్ కనుపించకపోతే...."

"నిన్ను కాపలాకి పెట్టింది ఆ గెస్ట్‌హౌస్‌కా ? ఈమేమ్‌సాబ్‌కా ?" ఇంకా ఎక్కడో సన్నగా రగుల్తున్న చికాకుని వాడి మీద ప్రదర్శించాడు సురేష్.

వాడు తలగోక్కుంటూ నాకేసి చూసి అదోలా నవ్వేడు వెధవనవ్వు! ఆ నవ్వులో ఏముందో కాని, హైరానపడిచస్తున్నాను నేను.

సురేష్ నేనూ ముందు నడుస్తున్నాం.

వీడు వెనుకే ఎలుగుబంటిలా-

ఉండండి "మేమ్ సాబ్ !" అన్నాడు "మీ గుర్తుగా నాకేమిస్తారో చెప్పలేదు" మళ్ళీ అదే నవ్వు !

"దాచి లెంపకాయ కొడితే జీవితాంతం గుర్తుంటుంది. ఒక్కటిస్తే సరి........" రౌద్రంగా అన్నాడు సురేష్.

"తుమ్ చుప్ రహో సాబ్ !" ఏమిటర్థమైందోకాని టూడూ సురేష్ మీద మండిపడ్డాడు. అనుకోనివాడి ప్రతిఘటనకు సురేష్, నేనూ కూడా షాక్ అయ్యేం. కాని ముందుగా నేనే తేరుకుని "తుమ్ చుప్ రహో" అనిగట్టిగా కసిరేను. సురేష్ కేసి గుర్రుగా చూసేడువాడు.

అయినా ఏమిటి వీడి ఉద్దేశం? డబ్బులిస్తే తీసుకోలేదు. వచ్చిన దగ్గర్నుంచి నీడలా వెంటాడి ప్రాణాలు తీస్తున్నాడు. వీడాసిస్తున్నదేమిటసలు? ఒక వేళ సురేష్ అక్కడికి రాకపోయుంటే వీడి ప్రవర్తన ఇంకా ఎలా వుండేది? రకరకాల వూహలకే భయపడుతూ మాట్లాడకుండా చక చకా నడవడం మొదలెట్టేను.

త్రోవలో సురేష్ చాలా మాట్లాడేడు. ఒంటరి జీవితం ఎంత ప్రమాదకరమైనదో చెబుతూ నా ఎడల అతని అభిప్రాయాలు కూడా వివరించాడు.

నేనిలా నాట్య ప్రదర్శనలివ్వటం అతనికి సుతరామూ ఇష్టం లేదు— నాట్యం అంటే అతనికి వట్టి తైతక్కలు- డబ్బు కావాలంటే హాయిగా నాలుగు సినిమాల్లో నటించి మానేసినా చాలని తేల్చేడు. నా స్వభావానికి విరుద్ధం అతనిది. ఇటు నుంచి వెళ్ళేక నాన్నగారెటూ పెళ్ళి ప్రస్తావన తెస్తారని ముందుగానే అతని అభిప్రాయాలు నాకు తెలియజేస్తున్నాడు.

నేనతనికి ఎలాటి జవాబు చెప్పకుండా మౌనంగా నడుస్తున్నాను. మనసంతా చికాకుగా వుంది. నాన్నగారికెంత చెప్పినా సరే "కొన్ని విషయాల్లో సర్దుకుని గృహిణి కావటం ముఖ్యం- ముందు నీ జీవితం- తరువాతే నాట్యం" అంటారు.

గెస్ట్ హౌస్ చేరుకున్నాం.

సాయంకాలం నా నాట్యప్రదర్శన మొద



లైంది. కనుచూపుమేర వరకు వేసిన ఆరు బయట పెండాల్‌లో జనం కిటకిటలాడి పోతున్నారు. యధాప్రకారంనేను నాట్యంలో లీనమైపోయాను.

కృష్ణావతార మహిమను వర్ణించే కృతి అది. 'ఎందరినో ఆదుకున్న మహాను భావుడివి. వన్నెలా కాపాడుతావోనని భక్తుడు మొరపెట్టుకుంటూన్న దృశ్యం. నా సమస్య ఎలా తీరుస్తావో నీదే భారం అని నేను కూడా ఎన్నో విన్నపాలు చేసు కుంటూ అందులో లీనమైపోయాను.

అందులో ఒక చోట కుబ్జ పేరు రాగానే నాకు చట్టున టూడూ గుర్తొచ్చాడు.

అతి ఆశ్చర్యం!

వేదిక వానుకొని కూర్చుని నన్నే తదే కంగా చూస్తున్నాడు వాడు. నేను తీక్ష ణంగా వాడికేసి చూడబోయేంతలో మెరు పులా పక్కకి తప్పుకున్నాడు.

ప్రదర్శన ముగిసింది. అభిమానులతో, ఆటోగ్రాఫులతో గంటవరకూ నాకు వూపిరి తిరగలేదు. తరువాత వేన్‌లో అంతా గెస్ట్ హౌస్ చేరుకున్నాం. టూడూ మౌనంగా వేన్‌లో కింద చతికిలబడి కూచున్నాడు. నేను మధ్యాహ్నం నోరు మూసుకోమన్న దగ్గర్నుంచి వాడి నోట అసలు మాటే లేదు.

మరో గంటలో మా ప్రయాణం. హడావిడిగా మేకప్ తీసేసి, నా సామాను సర్దుకోవటంలో పడ్డాను.

ఒక్కసారి ఒళ్ళు నాకు చల్లగా అయి పోయింది.

అతి ముఖ్యమైన కవరొకటి ఎంత వెతి కినా దొరకటం లేదు. కంగారుగా నా సామానంతా కిందా మీదా వేసి తెగ వెతి కాను. సందేహం లేదు- పోయింది,

ఎవరు తీసి ఉంటారన్నది నాకైతే స్పష్టంగా తెలిసిపోతూంది కాని, బయటకు చెప్పదల్చుకోలేదు నేను. ఈ విషయం తెలుస్తె సురేష్ తక్కువ గొడవేమీచెయ్యడు. పోయినది ఎటూ దొరకదు. అనవసరమైన గొడవ మాత్రం ఎందుకని మౌనం వహించ దలచుకున్నాను.

నేనిలా గాభరాగా వెతుక్కుంటున్న సమయంలో దూరం నుండే రెండుసార్లు తొంగి చూసి గప్‌చిప్‌గా వెళ్ళిపోయాడు టూడూ.

ఇలాంటి అనుభవం నాకింకెన్నడూ జరగలేదు.

కార్లు వచ్చేసాయి. మా బృందమంతా కార్లెక్కేరు. సామానంతా లోపలికి చేర్చేరు ఆరోజు గెస్ట్‌హౌస్‌లో ఉన్నవాళ్ళంతా నాప్రదర్శనకు వచ్చేరు. వాళ్ళంతా నాకెంతో ఆదరంతో అభిమానంతో వీడ్కోలిస్తున్నారు అందరి వద్దా సెలవు తీసుకుంటున్నాను.

"టైమవుతూంది....ట్రెయిన్ మిస్సవు తాం" సురేష్ హెచ్చరికగా ఓ కేకవేసి కారెక్కేడు. అతని వెనుకే నేనూ వెళ్ళి కార్లోకూచున్నాను.

అప్పటి వరకూ ఏ మూల నున్నాడో కాని, చట్టూనకారు విండో దగ్గరకు ఒక్క ఉరుకు ఉరికాడు టూడూ.

"మేమ్ సాబ్....నేను....నే....ఎ... తెలియకుండా..." వాడికంఠం తడబడి సన్నగా కళ్ళల్లో నీటిజీర మెదుల్తూంది.

"నాకు తెలుసు టూడూ ....

చెప్పనవసరం లేదు" అన్నాను. కారు కదిలింది.

"ఏంకొట్టేే సాదేమిటి అడవివెధవ ! ఏదో గుర్తుగా ఇమ్మని పొద్దుట నుండి అఘోరిస్తున్నాడుగా నువ్వివ్వకపోతే వాడే తీసుకుని ఉంటాడు....ఏమైనా పోయిందా?" సురేష్ నన్ను గుచ్చిగుచ్చి చూస్తూ అడిగాడు.

"ఏమీపోలేదు" తుంచినట్టుగా అనేసి బయటకు ముఖం తిప్పుకున్నాను నేను.

కాని...పోయింది !

పదీ....పాతికా కాదు .... రెండు వేల రూపాయలు !

త్రోవలో ఎప్పుడే అవసరం పడు తుందోనని వెంట ఎప్పుడూ ఆ మాత్రం డబ్బు తీసుకు వెళ్తుంటాను. నా స్నేహితు రాలు త్రివేణి నాకు రాసిన కవరులో మొత్తం డబ్బుంచి నా వాలెట్‌లో పెట్టేను. కవరుతో సహామాయమయింది.

ఎవరు తీసి ఉంటారో ఊహిస్తూనే ఉన్నాను. అయినా చివరిక్షణంలో నాకు సాక్ష్యం కూడా దొరికేసింది.

నన్ను తొందరగా రమ్మని హెచ్చరిస్తూ సురేష్ చేత్తో ఉండగాచుట్టి పారేసినది ఏమిటానని నేను తీసిచూసానని అతనికి తెలియదు.

అది మా త్రివేణి నాకు రాసిన కవరు !

సురేష్ కిలాంటి జబ్బు కూడా ఉందని నా కప్పుడే తెలిసింది. మధ్యాహ్నం నేను బయటకు వెళ్ళిన టైములో సునాయాసంగా తీసేసి ఉంటాడు. ఎంతగా నటించి ఆ నేరాన్ని ధైర్యంగా మరొకరిమీద మోప జూస్తున్నాడు సురేష్!

డబ్బు పోయిందని, నువ్వు తీశావని అనడం నాకిష్టం లేదు. కారణం అతను నాన్నగారి స్నేహితుడి కొడుకు. చెప్పు కుందికి పెద్దింటివాడే.

అయినా పోయిన డబ్బు గురించి నేను బాధపడలేదు. ఒక విధంగా నా జటిల సమస్య పరిష్కారమైనందుకు సంతో షించాను. అబద్ధాలాడేవాళ్ళన్నా, దొంగ బుద్ధులున్న వాళ్ళన్నా నాన్న గారికి పరమ అసహ్యం. ఈ విషయం తెలిసాక ఆయన ఇక చస్తే సురేష్ ప్రసక్తి తీసుకురారు. అది ముమ్మాటికి నిజం.

అందగాడినని గర్వించే సురేష్ అతి వికృతంగా కనిపిస్తున్నాడు నాకళ్ళకి.

ఆదివాసి విద్యావిహీనుడు- వికృతా కారుడు అనుకున్నటూడు మాత్రం అతి ఉన్నతుడయ్యాడు నా మనసులో.

నా నాట్యప్రదర్శన జరుగుతూండగా నా కాలి గజ్జెల నుండి ఒక మువ్వ తూలి అతని ముందు పడింది. చట్టున దానిని పిడికిలి మధ్య బిగించి కళ్ళకద్దుకుని పదిలంగా గుండెలకద్దుకున్న సంగతి నర్తిస్తూనే నేను గమనించానని పాపం టూడూకి తెలియక తెలియదు. దొంగతనంగా సంగ్రహించా ననుకుంటున్నాడు కనుక నాలో చెప్పేయా లన్నదే వాడి తపన!

అలాంటి కళాభిమానిని నేనెలా మరచి పోగలను?

●